వాయుగుండం ప్రభావంతో వర్షాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు నమోదయ్యాయి. వాయుగుండం పశ్చిమ బెంగాల్ వైపు కదిలినా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం వర్షాలు నమోదైనట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శని, ఆదివారాల్లోనూ వర్షాలు నమోదవుతాయని తెలిపారు. శుక్రవారం నాడు కాకినాడలో 96 మిల్లీమీటర్లు, శంఖారావంలో 65.2, పిఠాపురంలో 62.5, పెదపూడిలో 59, యలమంచిలిలో 42.7, సామర్లకోటలో 39.7, చింతపల్లిలో 35.5, నర్సీపట్నంలో 20.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 60 ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడినట్లు పేర్కొన్నారు. శనివారం నాడు అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, చిత్తూరు, విజయనగరం, మన్యం, విశాఖపట్నం, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అన్నమయ్య, తిరుపతి, సత్యసాయి, కడప జిల్లాల్లో పిడుగులతోపాటు వర్షాలు పడే అవకాశం వుందన్నారు. ఆదివారం నాడు శ్రీకాకుళం, మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం వుందని, ప్రజలు అప్రమత్తంగా వుండాలని సూచించారు.

కొనసాగుతున్న కార్డన్ సెర్చ్

- 1313 వాహనాల సీజ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 22 నుంచి చేపట్టిన కార్డన్ సెర్చ్ శుక్రవారం కూడా కొనసాగింది. 276 ప్రాంతాల్లో చేపట్టిన కార్డన్ సెర్చ్‌లో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 1,313 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. అనుమానాస్పదంగా వున్న వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. 24 కేసులు నమోదు చేసి 10 మందిని అరెస్టు చేశారు. మరో ఎనిమిది మందికి 41ఎ నోటీసులు జారీ చేశారు. పలు ప్రాంతాల్లో నాటుసారా, అక్రమ మద్యంపై దాడులు నిర్వహించి మద్యాన్ని స్వాధీనం చేసుకోవడంతోపాటు నాటుసారా తయారీకి ఉపయోగించే ఊటను ధ్వంసం చేశారు. అక్రమంగా నిల్వ వుంచిన నాలుగు వేల లీటర్ల డీజిల్‌ను సీజ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకారం అందించాలని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఈ మేరకు ఒక ప్రకటనలో కోరారు. ఎక్కడైనా.. ఎవరైనా.. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతుంటే 112, 100 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఫుడ్‌ప్యాట్స్ కార్మికుల విజయం తథ్యం

- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి -తాడేపల్లిగూడెం (పశ్చిమగోదావరి జిల్లా)

వేతన ఒప్పందం కోసం ఫుడ్‌ప్యాట్స్ కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు అభినందనీయమని, కార్మికులు మరింత ఐక్యంగా, పట్టుదలతో పోరాడితే విజయం తథ్యమని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. వేతనం ఒప్పందంపై యాజమాన్యం మొండి వైఖరిని నిరసిస్తూ 3ఎఫ్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని ఫుడ్‌ప్యాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ ప్రధాన గేటు వద్ద కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ఐదో రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్, జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.రంగారావు, ఎఫ్‌ఐటియు రాష్ట్ర నాయకులు మూర్తి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. 14 నెలలుగా వేతన ఒప్పందం అమలు చేయకుండా 3ఎఫ్ యాజమాన్యం కాలయాపన చేయడాన్ని ఖండించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నా, వేతన ఒప్పందం 2023 మార్చిలోనే ముగిసినా ఎందుకు కొత్త ఒప్పందం చేయడంలేదని యాజమాన్యాన్ని నిలదీశారు. వేతన ఒప్పందం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి అమలు చేయాలని కోరారు. వేతన ఒప్పందంపై యాజమాన్యంతోనూ, ఏలూరు లేబర్ అధికారులతోనూ దఫదఫాలుగా చర్చలు జరిగాయని తెలిపారు. 3ఎఫ్ యాజమాన్యం మొండివైఖరి వీడకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎఫ్‌ఐటియు రాష్ట్ర నాయకులు మూర్తి మాట్లాడుతూ 3ఎఫ్ కార్మికులు చేపట్టిన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

తగ్గిన సమీక్షలు

- జరగని డిసిసి, డిఎల్‌ఆర్‌సి భేటీలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

జిల్లాల అభివృద్ధిలో కీలకమైనవి జిల్లా సమన్వయ కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా సమావేశాలే. అనేక జిల్లాల్లో ఇటువంటి సమావేశాలు, సమీక్షలపై శ్రద్ధ తగ్గుతోందన్న విమర్శలు వస్తున్నాయి. సంక్షేమం, అభివృద్ధికి కీలకమైన ఈ సమావేశాలపై కొన్ని జిల్లాల్లో పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర స్థాయిలో కార్యదర్శుల సమావేశాలు, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశాలు ఎంత ప్రాధాన్యత కలిగినవో జిల్లాల్లో డిసిసి, డిఎల్‌ఆర్‌సి సమావేశాలు అంతే ముఖ్యమైనవి. వీటిని జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్‌ల ఛైర్మన్ల ఆధ్వర్యాన బ్యాంకులతో నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

ప్రధానంగా వార్షికాంతంలో నిర్వహించే సమావేశాలకు మరింత ప్రాధాన్యత ఉంటుంది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 11 జిల్లాల్లో ఈ రెండు రకాల సమీక్షలూ నిర్వహించలేదు. సమావేశాల నిర్వహణకు ప్రత్యేక తేదీలను ఖరారు చేసినప్పటికీ, కొన్ని జిల్లాల్లో మాత్రం స్పందన కనిపించలేదు. అల్లూరి సీతారామరాజు, బాపట్ల, చిత్తూరు, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, గుంటూరు, కర్నూలు, ఎన్‌టిఆర్, పల్నాడు, నెల్లూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అటు డిసిసి, ఇటు డిఎల్‌ఆర్‌సి సమీక్షలు జరగలేదు.

వర్షాకాలంలో ప్రజలకు, రైతులకు నష్టం వాటిల్లకుండా చూసేందుకు, నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యలు తీసుకోవడం, వేసవిలో కూడా పంటలు, ప్రజలకు, తాగునీరు వంటి చర్యలు తీసుకునేందుకు ఈ భేటీల్లోనే చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ఇతర అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లాస్థాయిలో అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలపైనా సమీక్షించాల్సి ఉంటుంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన సమావేశాల నిర్వహణలో అలసత్వం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటివరకు సమీక్షలు నిర్వహించని జిల్లాల్లో వెంటనే ఈ సమావేశాలు నిర్వహించాలని ఆయా జిల్లాల యంత్రాంగాలకు స్పష్టం చేసినట్లు తెలిసింది.

ప్రభుత్వమే డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వాలి

ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం రవాణాశాఖ ద్వారానే డ్రైవింగ్ లైసెన్స్‌లు జారీ చేయాలని, జూన్ ఒకటి నుంచి ప్రైవేట్ డ్రైవింగ్ స్కూల్స్ సిఫార్సుతో డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇవ్వాలనే ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించుకోవాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ శివాజి, ముజఫర్ అహ్మద్ ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని రంగాలనూ ప్రైవేటుపరం చేయాలనే కుట్రతోనే కీలకమైన రవాణా రంగాన్ని ప్రైవేటీకరించేందుకు బిజెపి ప్రభుత్వం చట్టం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తలూపడం సరైంది కాదని పేర్కొన్నారు. ప్రజల భద్రత రీత్యా రవాణా రంగంలో ఎలాంటి ప్రక్రియ అయినా ప్రభుత్వ అజమాయిషీలోనే వుండాలన్నారు. భద్రతా ప్రమాణాలను తప్పకుండా పాటించాల్సిన డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియను ప్రైవేట్‌కు ఇవ్వడం సరైందికాదన్నారు. ప్రజల భద్రతకు సంబంధించిన ఈ ప్రక్రియపై ప్రభుత్వం పునరాలోచన చేసి, ప్రైవేట్‌కు ఇవ్వాలన్న ఉత్తర్వులను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

రామాంజినేయులు (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి - కొత్తచెరువు (సత్యసాయి జిల్లా)

అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శ్రీసత్యసాయి జిల్లా మండల పరిధిలోని లోచర్ల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... లోచర్ల గ్రామానికి చెందిన రైతు మునిమడుగు రామాంజనేయులు (57) తనకున్న ఎకరా పొలంతోపాటు మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకున్నారు. ఇందులో వేరుశనగ, ఇతర ఉద్యానవన పంటలు సాగు చేసేవారు. సాగు నిమిత్తం దాదాపు రూ.10 లక్షల వరకు అప్పులు చేశారు. గత ఐదు సంవత్సరాలుగా పంటలు సక్రమంగా పండకపోవడంతో అప్పులకు వడ్డీ భారం అధికమైంది. రుణదాతల ఒత్తిడి, అప్పులు తీరే మార్గం లేక ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని రామాంజనేయులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటనా స్థలాన్ని సిఐ రాజా రమేష్ పరిశీలించారు.

విద్యార్థులు న్యాయ సూత్రాలను విస్మరించకూడదు

- విట్ 7వ వార్షికోత్సవ సభలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి రవికుమార్
- పలువురు విద్యార్థులు, అధ్యాపకులకు అవార్డులు అందజేత

రిసెర్చ్ స్కాలర్ అవార్డు అందుకుంటున్న బెజ్జం వైలా

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

విద్యార్థులు న్యాయ సూత్రాలను విస్మరించకూడదని, అది సమాజానికి ఎంతో ప్రమాదకరమని సుప్రీం కోర్టు న్యాయమూర్తి సిటి రవికుమార్ తెలిపారు. అమరావతిలోని విఐటి వర్సిటీ 7వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌరవ అతిథులు సుప్రీం కోర్టు న్యాయమూర్తి సిటి రవికుమార్, మైక్రోసాఫ్ట్ డాటా ప్లాట్‌ఫాం డైరెక్టర్ అమిత్ చౌదరి, విసి డాక్టర్ జి విశ్వనాథన్ విశ్వవిద్యాలయ వార్షిక నివేదికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అకాడమిక్ అవార్డులు 274 మందికి, ఎండోమెంట్ అవార్డులు 12, అధ్యాపక అవార్డులు 241, రీసెర్చ్ స్కాలర్స్ అవార్డులు 271 మందికి అందజేశారు. సభలో న్యాయమూర్తి రవికుమార్ మాట్లాడుతూ జీవితంలో అంకిత భావంతో పనిచేస్తే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని, ప్రతి విద్యార్థి అంకిత భావంతో విద్యను అభ్యసించి మహోన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. అకడమిక్, రిసెర్చ్ రంగాల్లో బహుమతులు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. అమిత్ చౌదరి మాట్లాడుతూ ఆధునిక విద్యలో డేటా ప్లాట్‌ఫారమ్‌లు, సాంకేతికత కీలక పాత్ర గురించి తెలియజేశారు.

మైక్రోసాఫ్ట్ చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరిస్తూ విఐటి విశ్వవిద్యాలయం ఉన్నత విద్యలో చేస్తున్న కృషిని కొనియాడారు. విఐటి వ్యవస్థాపకులు, విసి జి విశ్వనాథన్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి 27 శాతం మాత్రమే ఉందని, ఇది ఇంకా పెరగాల్సిన అవసరముందని పేర్కొన్నారు. విఐటి నాలుగు క్యాంపస్‌లలో 80 వేల మంది విద్యార్థులకుపైగా చదువుతున్నారని, అత్యుత్తమ విద్యా విధానాలు, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యనందిస్తున్నామని, విద్యార్థులు సాధిస్తున్న విజయాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. యూనివర్సిటీ హయ్యర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించి వారి ఉన్నతవిద్యకు సహాయం చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల సర్వీస్‌ను పూర్తి చేసిన 24 మంది అధ్యాపకులు, ముగ్గురు సిబ్బందిని సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్‌వి కోటారెడ్డి, డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి తదితరులు పాల్గొన్నారు.

సిఎస్‌ను తప్పించాలనే డిమాండ్ తగదు : వైసిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పోలింగ్‌కు ముందు విధ్వంసం సృష్టించేందుకు డిజిపిని బదిలీ చేయించుకుందని, టిడిపి ఇప్పుడు కౌంటింగ్ కేంద్రాల్లో ఉద్రిక్తతలను సృష్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి బదిలీకి కుట్రలు చేస్తోందని వైసిపి ఆరోపించింది. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో వైసిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి గౌతంరెడ్డి శుక్రవారం మీడియాతో మాట్లాడారు.

జగన్ ప్రభుత్వం కూలిపోతుంది

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వైసిపి అహంకార, అరాచక, హింసాత్మకమైన పాలనకు జూన్ 4న తెరపడుతుందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్పష్టమైన మెజార్టీతో టిడిపి గెలవబోతుందని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని తెలిపారు. బాక్సులు పగలగొడితే రీ పోలింగ్ అడగలేదని సజ్జల రామకృష్ణారెడ్డి అవగాహన లేకుండా పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని అన్నారు. ఇంకా కొంతమంది అధికారులు జగన్ సేవలో తరించాలని తపన పడుతున్నారని, ఇకనైనా వారు బయటకు రావాలని అన్నారు.

ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని వైసిపి హింసకు పాల్పడిందని టిడిపి ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ అన్నారు. పల్నాడు, తిరుపతి, చంద్రగిరి, నరసరావుపేటతోపాటు చాలాచోట్ల విధ్వంసం సృష్టించారని చెప్పారు. 307 కేసు పెట్టి ఉంటే పిన్నెల్లికి బెయిల్ వచ్చేది కాదన్నారు. పోలీసుల సమస్యలు పరిష్కరం చాలని కోరుతూ డిజిపి హరీష్‌కుమార్ గుప్తాను ఆయన కార్యాలయంలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. పిన్నెల్లి అరాచకాలకు దళిత, గిరిజనులు సైతం ఇబ్బందులు పడ్డారని టిడిపి ఎస్‌టి సెల్ అధ్యక్షులు ఎం ధారునాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నిర్విరామంగా ఆరోగ్యశ్రీ సేవలు

- ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సిఇఒ జి లక్ష్మీశా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆరోగ్యశ్రీ ద్వారా అందరికీ సకాలంలో వైద్యం అందుతోందని, ఎక్కడా ఈ సేవలకు అంతరాయం ఏర్పడలేదని ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సిఇఒ జి లక్ష్మీశా వెల్లడించారు. ఆరోగ్యశ్రీ సేవలకు అంతరాయం కలిగించకుండా సేవలు అందించాలని చేసిన విజ్ఞప్తికి నెట్‌వర్క్ హాస్పటల్స్ సహకరిస్తున్నాయని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.3,566.22 కోట్లను నెట్‌వర్క్ హాస్పటల్స్ ఖాతాలో జమ చేశామని, ఈ ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలల్లో రూ.366 కోట్లను నెట్‌వర్క్ హాస్పటల్స్‌కు జమచేశామని తెలిపారు. ఈ నెల 22న 6,718 మంది, 23న 7,118 మంది లబ్ధిదారులు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందారని వివరించారు. గత సంవత్సర కాలంలో రాష్ట్రంలో రోజుకు సగటున 5,349 మంది లబ్ధిదారులు ఆరోగ్యశ్రీ సేవలు పొందారన్నారు. పొరుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన హాస్పటల్స్‌లో కూడా ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయించుకునే వెసులుబాటు ఉందన్నారు.

ఫ్లిప్‌కార్ట్‌లో గూగుల్ రూ.2900 కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ : బెంగళూరు కేంద్రంగా పని చేస్తోన్న ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌లో అల్ఫాబెట్‌కు చెందిన గూగుల్ 350 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.2900 కోట్లు) పెట్టుబడులు పెట్టింది. దీంతో ఫ్లిప్‌కార్ట్‌లో గూగుల్ మైనారిటీ వాటాను పొందనుంది. అయితే ఎంత వాటా కొనుగోలు చేసిందనే విషయాన్ని స్పష్టంగా వెల్లడించలేదు. ఫ్లిప్‌కార్ట్‌లో ప్రస్తుతం అమెరికాకు చెందిన వాల్‌మార్ట్ 85 శాతం వాటా కలిగి ఉంది.

HDFC BANK
We understand your world
హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పారెల్ (వెస్ట్), ముంబాయి, మహారాష్ట్ర-400013.
బ్రాంచ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్., 50-96-5, ప్లాట్ నెం.75, సీతమ్మధార, పాత ఎస్.బి.హెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)
నిబంధనలు 2002 యొక్కరూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్**, రిజిస్టర్డ్ కార్యాలయం బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013 మరియు కార్యాలయం / రీజనల్ కార్యాలయం **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్**, గ్రౌండ్ ఫ్లోర్, ఆర్ ఎస్ నెం.184/2, జగన్నాధపురం, గణపవరం, ఏలూరు జిల్లా, గణపవరం-534198, ఆంధ్రప్రదేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 9వ నిబంధనతో చదివే 13(2)వ విభాగము క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది. సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణం **రూ.58,78,523.51 పై (అక్షరాల యాభై ఎనిమిది లక్షల డెబ్భై ఎనిమిది వేల ఐదు వందల ఇరవై మూడు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే)** మరియు **తేది.29.01.2024** నుండి చెల్లించవలసిన భవిష్య వడ్డీ మరియు పీనల్ వడ్డీ మరియు ఖర్చుల, చార్జీలతో సహా చెల్లించమని కోరుతూ **ఋణగ్రహీతలు : 1) శ్రీ నాయి ఏజెన్సీస్ (దరఖాస్తుదారు),** డి.నెం.7/68/2, ఇండి రోడ్డు, గణపవరం మండలం, గణపవరం, ప.గో.జిల్లా-534198, ఆంధ్రప్రదేశ్. **2) శ్రీ పెరుమాళ్ల వెంకట ఫణీంద్ర కుమార్ (సహ-దరఖాస్తుదారు), తండ్రి. వెంకట విజయ రాఘవ రావు,** ఇంటి నెం.9-71, నేతలవారి వీధి, రామలయం గుడి దగ్గర, గణపవరం మండలం, గణపవరం-534198, ఆంధ్రప్రదేశ్. **3) శ్రీమతి పెరుమాళ్ల భూషలత (హామీదారు), భర్త / తండ్రి మల్లిఖార్జున రావు,** ఇంటి నెం.9-71, నేతలవారి వీధి, రామలయం గుడి దగ్గర, గణపవరం మండలం, గణపవరం-534198, ఆంధ్రప్రదేశ్ వార్లను కోరుతూ **తేది.29.01.2024** న **డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ "9"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్.,** వారు **తేది.21.05.2024** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి **మెస్సర్స్ హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఛార్జీకి **తేది.29.01.2024 నాటికి రూ.58,78,523.51 పై (అక్షరాల యాభై ఎనిమిది లక్షల డెబ్భై ఎనిమిది వేల ఐదు వందల ఇరవై మూడు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే)** + దానిపై వర్తించు భవిష్య వడ్డీతో సహా లోబడి ఉంటాయని ఋణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం యొక్క ఆర్.వి.ఎన్.నెలు.166/1, 166/2 & 157/3 లోని ప్లాట్ నెం.11, డి.నెం. 4-1-15 దగ్గర విస్తీర్ణం 257.80 చ.గజాలలోని నివాసయోగ్యమైన ఖాళీ స్థలం **శ్రీ పెరుమాళ్ల వెంకట ఫణీంద్ర కుమార్** గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** కొనుగోలుదారునికి చెందిన ప్లాట్ నెం.10 లోని స్థలం, **దక్షిణం :** ప్లాట్ నెం.3 లోని స్థలం, **పడమర :** పంచమర్తి వెంకటేశ్వర్లు గారికి చెందిన ప్లాట్ నెం.12 లోని స్థలం, **ఉత్తరం :** 33 అ.ల వెడల్పు రోడ్డు.

తేది : 21.05.2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

HDFC BANK
We understand your world
హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పారెల్ (వెస్ట్), ముంబాయి, మహారాష్ట్ర-400013.
బ్రాంచ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్., 50-96-5, ప్లాట్ నెం.75, సీతమ్మధార, పాత ఎస్.బి.హెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)
నిబంధనలు 2002 యొక్కరూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్**, రిజిస్టర్డ్ కార్యాలయం బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013 మరియు కార్యాలయం / రీజనల్ కార్యాలయం **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్**, ఇండి నెం.25-11-1, మండల్ ఆఫీస్ ఎదురుగా, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, ఏలూరు-534006 ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 9వ నిబంధనతో చదివే 13(2)వ విభాగము క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది. సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణం **రూ.5,07,75,711.58 పై (అక్షరాల ఐదు కోట్ల ఏడు లక్షల డెబ్భై ఐదు వేల ఏడు వందల పదకొండు రూపాయల యాభై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు **తేది.20.01.2024** నుండి చెల్లించవలసిన భవిష్య వడ్డీ మరియు పీనల్ వడ్డీ మరియు ఖర్చుల, చార్జీలతో సహా చెల్లించమని కోరుతూ **ఋణగ్రహీతలు : 1) శ్రీ వెంకటేశ్వర రావు ముంగర (దరఖాస్తుదారు), తండ్రి. ఆనోకు ముంగర,** ఇంటి నెం.3-35, పైడిచింతపాడు (గ్రా), ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, చాటపర్రు, ఏలూరు-534004. **2) శ్రీమతి మల్లేశ్వరి ముంగర (సహ-దరఖాస్తుదారు), భర్త / తండ్రి. వెంకటేశ్వర రావు ముంగర,** ఇంటి నెం.3-35, పైడిచింతపాడు (గ్రా), ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, చాటపర్రు, ఏలూరు-534004. **3) శ్రీమతి ఘంటసాల సంజీవమణి (సహ-దరఖాస్తుదారు), భర్త / తండ్రి. వెంకటేశ్వర అప్ప ముంగర,** ఇంటి నెం.1-57, పైడిచింతపాడు (గ్రా), ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, చాటపర్రు, ఏలూరు-534004. **4) శ్రీమతి నికిత బాలె (సహ-దరఖాస్తుదారు), భర్త / తండ్రి వెంకటేశ్వర రావు ముంగర,** ఇంటి నెం.3-35, పైడిచింతపాడు (గ్రా), ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, చాటపర్రు, ఏలూరు-534004. **5) శ్రీమతి ముంగర విజయ (సహ-దరఖాస్తుదారు), భర్త / తండ్రి. వెంకటేశ్వర రావు ముంగర,** ఇంటి నెం.3-35, పైడిచ